# ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం



ఎలబోతారంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సర్పంచ్ మ్యాకల శిరీషాముకుందరెడ్డి

చిగురుమామిడి, నవంబర్ 20: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చిగురుమామిడిలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, రేకొండలో బిల్ల వెంకట్ రెడ్డి, బొమ్మనపల్లిలో కత్తుల రమేశ్, కొండాపూర్‌లో తోడేటి శ్రీనివాస్, నవాబ్ పేట్‌లో పిల్లి వేణు, గాగిరెడ్డి పల్లెలో కల్వల సంపత్ రెడ్డి, ఇందుర్తిలో ఎస్కే సిరాజ్, ఓగులాపూర్‌లో ఎంద్ర నారాయణ, గునుకుల పల్లెలో సన్నిల మల్లేశం, ముల్కనూర్‌లో బుర్ర తిరుపతి, రామంచలో గిట్ల తిరుపతిరెడ్డి, తదితర గ్రామాల్లో గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి మద్దతు తెలుపాలని, మరోసారి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, రామోజు కృష్ణమాచారి, మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, వైస్ ఎంపీపీ భేతి రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి కృష్ణయ్య, ఎంపీటీసీ కొత్తూరు సంధ్య, నాయకులు చాడ వేణుమాధవ్, గడ్డం అనిల్, రెంటాల ఉమామహేశ్వర్ రెడ్డి, ఆల్లేపు సంపత్, మోర రాజేశం, సంగం శ్రీలత, పిట్టల రత్తవ్వ, కల్వల సంపత్ తదితరులున్నారు.

**సైదాపూర్‌లో..**

సైదాపూర్, నవంబర్ 20: మండలంలోని ఎలబోతారంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల శిరీషాముకుంద రెడ్డి, దిశ కమిటీ సభ్యురాలు ఓరుగంటి దేవేంద్ర, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



రేకొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 20 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. సోమవారం మండలంలోని మీర్జాపూర్, వంగరామయ్యపల్లి, భల్లూనాయక్‌తండా గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలందరూ మూడోసారి కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు వంగ విజయలక్ష్మి, రజిత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వంగరామయ్యపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస

## నేడు హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి హరీశ్‌రావు పర్యటన

హుస్నాబాద్/కోహెడ, నవంబర్ 20 : హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో మంగళవారం మంత్రి హరీశ్‌రావు పర్యటించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు కోహెడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో జరిగే రోడ్ షోలో మంత్రి ప్రసంగిస్తారని వారు పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు చిగురుమామిడి మండల కేంద్రంలోని ఐవోసీ పెట్రోల్‌బంక్ మీదుగా చిగురుమామిడి ప్రధాన రహదారుల నుంచి సర్వాయి పాపన్న విగ్రహం మీదుగా బస్టాండ్ వరకు జరిగే ర్యాలీలో పాల్గొంటారని, అక్కడే జరిగే రోడ్‌షోలో మంత్రి మాట్లాడుతారని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు అక్కన్నపేట మండల కేంద్రంలో జరిగే ర్యాలీ, రోడ్‌షోలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 6గంటలకు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి విగ్రహం వద్ద నుంచి మల్లెచెట్టు చౌరస్తా, మెయిన్‌రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీలో పాల్గొంటారని, అనంతరం అక్కడే జరగబోయే రోడ్‌షోలో మంత్రి ప్రసంగిస్తారని వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, చైర్మన్లు, డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేయాలని వారు కోరారు.



అక్కన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబరాజు, నాయకులు, కార్యకర్తలు

## కారు గుర్తుకే ఓటేయాలి

అక్కన్నపేట, నవంబర్ 20 : కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు అంతకపేట, గండిపల్లి, కుందన్‌వానిపల్లి, రామవరం, పోతారం(జే), కట్కూరు గ్రామాల్లో సతీశ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలకు ఓట్లు వేస్తే మన వేలుతో మన కండ్లను పొడుచుకున్నట్లు అవుతున్నదన్నారు. అధికార దాహంతో ఉన్న కాంగ్రెస్ ఉత్త మాటలు చెబుతూ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మితే మోసపోతే గోస పడుతామన్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బెజ్జంకి నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

బెజ్జంకి, నవంబర్ 20 : తిమ్మాపూర్ మండలంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని ప్రజలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ప్రజలు పెద్ద ఎత్తున సభకు రావడంపై ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి
- చిగురుమామిడి పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ



పోలీస్‌స్టేషన్‌లో వివరాలు అడిగి తెలుసుకుంటున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి

చిగురుమామిడి, నవంబర్ 20: ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి హెచ్చరించారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను సోమవారం సీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్తులు, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్, రూట్‌మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరచి, అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు, అక్రమ పంపిణీలను గుర్తించి బాధ్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన, అల్లర్లు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన నేరస్తులు, రౌడీ షీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ బీ రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృతంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



మూడోవార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న రేణుకా ఎల్లమ్మదేవస్థానం మాజీ చైర్మన్ పూదరి రవీందర్‌గౌడ్

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 20 : పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేసింది. ప్రతి ఇంటికీ వెళ్లి బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలు, అమలు చేయబోయే పథకాలకు సంబంధించి మ్యానిఫెస్టోను సోమవారం ఓటర్లకు అందజేశారు. పట్టణంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సతీశ్‌కుమార్ గెలుపు అభివృద్ధికి బాట

కోహెడ, నవంబర్ 20 : ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ కొక్కుల కీర్తి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేస్తే అభివృద్ధికి బాటలు వేసినట్లన్నారు. సోమవారం మండలంలోని ధర్మసాగర్‌పల్లిలో జడ్పీటీసీ నాగరాజు శ్యామల, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగరాజు మధుసూదన్ రావు, కొక్కుల సురేశ్, సర్పంచ్ సుజాతతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లోనె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



ధర్మసాగర్‌పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ కీర్తి, జడ్పీటీసీ శ్యామల